725) సామంతం / శ్రీ

ప॥ ఏది చూచిన నీవే యిన్ని యును మఱి నీవే।వేదవిరహితులకు వెఱతు మటుగాన॥

చ॥ ఇరవుకొని రూపంబులిన్నిటాను గలనిన్ను।బరికించవలెగాని భజియింపరాదు।
హరించెడి సత్సమాగంబు విడిచిన నీ-।స్మరణ విజ్ఞానవాసన గాదుగాన॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ యిహదేవతాప్రభలనెల్ల వెలుగుట నీకు ఈ సహజమనవలెగాని సరి గొలువరాదు
ఆహిమాంశుకిరణంబు లన్ని చోట్ల బరగు।గ్రహియింపరా దవగ్రాహములుగాన॥

చ॥ యింతయును తిరువేంకటేశ నీవునికి దగ।జింతింపవలెగాని సేవింపరాదు
అంతయు ననరుహము నరుహంబనగరాదు।అంతవానికి బరుల కలవడదుగాన॥